నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

సోమవారం 11 డిసెంబర్ 2023 MONDAY, DECEMBER 11, 2023 | KAMAREDDY | పేజీలు PAGES : 8

# అతివకు అభయం..

# నిర్భయ చట్టం

- రూ.వెయ్యి కోట్లతో నిర్భయ నిధి ఏర్పాటు
- పోక్సో చట్టం కింద కేసు నమోదైతే 20 ఏండ్ల జైలు
- నిర్భయ చట్టంపై అవగాహన కార్యక్రమాలు

## మహిళలకు రక్షణ కవచం



**మహిళల రక్షణ** కోసం కేంద్ర ప్రభుత్వం నిర్భయ చట్టం ప్రవేశపెట్టింది. నిర్భయ అంటే నేటి సమాజంలో ప్రతి ఒక్కరి మదిలో మెదులుతూ మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తున్న చట్టం. గతంలో ఎన్నడూ లేనంతగా మహిళలకు భద్రత కల్పిస్తున్న ఏకైక చట్టం. మహిళలను వేధించే వారి గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తున్న నిర్భయ చట్టంపై అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.నిర్భయ చట్టం అంటే ఏమిటీ? ఆ చట్టం ఎప్పుడు వచ్చింది? ఎందుకు తేవాల్సి వచ్చింది? ఆ చట్టం పరిధిలో ఉన్న అంశాలేంటివి? ఎటువంటి సమయాల్లో నిర్భయ చట్టం కేసు నమోదవుతుంది. ఈ చట్టం మహిళలకు ఎలాంటి భద్రత కల్పిస్తుందనే విషయాలపై వివరిస్తున్నారు.

–సదాశివనగర్, డిసెంబర్ 10

మధ్యపేజీల్లో..

# మహిళలకు ఆర్థిక భరోసా..



- లక్ష్యం దిశగా బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ
- 18,905 సంఘాలకు రూ.1032 కోట్లు లక్ష్యం
- 11,031 సంఘాలకు రూ.769 కోట్ల పంపిణీ
- నిజామాబాద్ జిల్లాలో 74.51 శాతం లక్ష్యం పూర్తి
- మహిళల ఆర్థిక సాధికారతే ధ్యేయంగా ముందుకు..

వివరాలు 3లో

**మహిళలు ఆర్థికంగా** ఎదిగేందుకు చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. గ్రామీణ ప్రాంతంలో పేదరిక నిర్మూలన కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో మహిళలకు రుణాల పంపిణీ కీలకంగా మారింది. గ్రామాల్లో ఎన్నో మహిళా స్వయం సహాయక సంఘాలు, సభ్యులు బ్యాంకు లింకేజీ రుణాలతో వ్యాపారాలు ప్రారంభించుకొని ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. రుణ పరిమితి సైతం గణనీయంగా పెంచడంతో వారికి మరింత ఆసరా అయ్యింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ సంఘాలకు రుణాల పంపిణీ జోరుగా కొనసాగుతున్నది. బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ లక్ష్యం దిశగా సాగుతున్నది. రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పెంచారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని మొత్తం 18,905 స్వయం సహాయక సంఘాలకు రూ.1032 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యాన్ని నిర్దేశించారు.ఈ నెల 8 వ తేది నాటికే 11,031 స్వయం సహాయక సంఘాలకు రూ.769 కోట్ల 53 లక్షల రుణాలను పంపిణీ చేసి 74.51శాతం లక్ష్యాన్ని పూర్తి చేశారు.

–కమ్మర్‌పల్లి, డిసెంబర్ 10



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటుదాం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

- అందరినీ గెలిపించుకునే బాధ్యత తీసుకుంటా
- నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు సేవ చేస్తా
- అధైర్య పడవద్దు, ఎల్లవేళలా అందుబాటులో ఉంటా
- బీఆర్‌ఎస్ కార్యకర్తలకు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే షిండే భరోసా

8

**వచ్చే స్థానిక** సంస్థల ఎన్నికల్లో సత్తాచాటుదామని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని, ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. మద్నూర్‌లో ఆదివారం నిర్వహించిన మద్నూర్, డోంగ్లి, జుక్కల్ మండలాల బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

–మద్నూర్, డిసెంబర్ 10

# తొగరి.. లాభాలు భారీ

- ఆశాజనకంగా కంది సాగు
- కామారెడ్డి జిల్లాలో 17 వేల ఎకరాల్లో సాగు
- పెరుగనున్న పంట దిగుబడులు

-వివరాలు 5 లో..